బాధితులకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తాం

దీక్ష శిబిరంలో బాధితులతో మాట్లాడుతున్న డీటీ విద్యాధరిరెడ్డి

చారకొండ, ఫిబ్రవరి 22: కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారి విస్తర ణలో భాగంగా చార కొండ-మర్రిపల్లి వరకు చేపట్టిన బైపాస్‌లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇంటి స్థలాలు పంపిణీ చేసి ఆదుకుంటామని డీటీ విద్యాధరిరెడ్డి అన్నారు. బైపాస్ బాధితులు చేస్తున్న రిలే దీక్షలు శనివారం 12వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరాన్ని డీటీ విద్యాధరిరెడ్డి, ఆర్ఐ భరత్‌గౌడ్ సందర్శించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు ఇండ్ల స్థలాలకు అను వైన ప్రభుత్వ భూమి గుర్తి స్తున్నట్లు చెప్పారు. త్వరలోనే బాధితులందరికీ ఇండ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులు దీక్షలు విరమింపజేయాలని కోరారు. తమకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేసే వరకు దీక్షలు కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం, సీపీఐ జిల్లా నేతలు బాలస్వామి, శ్రీనివాసులు, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

టన్నెల్ ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 22 : ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం ఎడమగట్టు కాల్వ లైనింగ్) దోమల పెంట టన్నెల్ దగ్గర జరుగుతున్న పనుల్లో శనివారం ఉదయం పని చేస్తుండగా పైకప్పు కూలి ప్రమాదం జరగడం చాలా విచారకరమని 8 మంది గల్లంతైనట్లు ప్రకటనలు వస్తున్నాయని వెంటనే రెస్క్యూటీంను దించి వారి ప్రాణాలను కాపాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఆయన మాట్లాడుతూ.. గతంలో ఐదేండ్ల కింద కురి సిన భారీ వర్షాలకు సొరంగం దగ్గర పనులు బంద్ అయి మిషిన్లు నీటిలో మునిగిపోయాయని అది తెలిసి కూడా ప్రభుత్వం హడావుడిగా పనులను ప్రారంభించడం జరిగిందని, ముందు జాగ్రత్తగా ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించకుండా పనులు చేపట్టడంతో ఈ ప్రమాదానికి కారణమైందన్నారు. ఇరిగేషన్‌శాఖ అధికారులు జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కంపెనీ యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యం వహించడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని దీనికి గుత్తేదారు జయప్రకాశ్ నారాయణ కంపెనీయే పూర్తి బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు శ్రీనివాస్, దేశ్యానాయక్, ఆంజనేయులు, బి.ఆంజనేయులు, శంకర్‌నాయక్, శివవర్మ, ఈశ్వర్, అశోక్, నర్సింహ, శ్రీనివాస్, బాలస్వామి, తారాసింగ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు

బల్మూరు, ఫిభ్రవరి22: మండలంలోని జినుకుంటలో నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా బాధ్యతగా కృషిచేస్తున్నామని కాంగ్రెస్ ఓబీ సీ మండల నాయకులు శివగౌడ్ శనివారం తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేవిధంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఫైలెట్ గ్రామంగా ఎంపికచేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నాసిరకం మాంసాన్ని విక్రయిస్తే చర్యలు

మార్కెట్‌లో మాంసాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

కల్వకుర్తి, ఫిబ్రవరి 22: మున్సిపాలిటీని మటన్ మార్కెట్, కూరగాయల మార్కెట్‌ను శనివారం మున్సిపల్ కమిషనర్ మహామూద్ షేక్ తనిఖీ చేశారు. మటన్ మార్కెట్‌లో విక్రయిస్తున్న మాంసాన్ని పరిశీలించారు. ఆరోగ్యకరమైన మేకలు, గొర్రెల మాంసాన్ని మాత్రమే విక్రయించాలని, నాసిరకమైన మాంసాన్ని విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పశువుల డాక్టర్ ధ్రువీకరించిన మేకలు, గొర్రెలను స్లాటర్ హౌజ్ వద్దకు తీసుకెళ్లి వధించాలని, అక్కడే శుభ్రం చేసుకుని కళేభరాలను మటన్ మార్కెట్‌కు తెచ్చుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్, సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పకపాటించాలి

సీజ్ చేసిన మోటారు సైకిళ్లతో ఎస్సై గురుస్వామి

తాడూరు, ఫిబ్రవరి 22 : ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎస్సై గురుస్వామి తెలిపారు. శనివారం ఎస్సీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్, కల్వకుర్తి ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. నెంబరుప్లేట్ లేని ఐదు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు మైనర్ బాలురకు వాహనాలు ఇచ్చినట్ల యితే వాహన యాజమానులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. లేని యెడల ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేయడంతో పాటు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీజ్ చేసిన మోటారు సైకిళ్లకు సంబంధించి నూతన నెంబరు ప్లేట్లను తీసుకొచ్చి వాహనానికి బిగించుకున్న తర్వాతే వాటిని రిజిల్ చేయడం జరుగుతుందని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★మహబూబ్‌నగర్‌లో ప్రముఖ సోలార్ కంపెనీలో పనిచేయుటకు ITI ఫిట్టర్, ఎలక్ట్రీషియన్ చేసిన వారు కావలెను. సం॥వ్రు॥
8686166354, 7842520780.
NT-MBNR

WANTED
★Wanted Helper for Cloth Showroom in Hyderabad. Food and Staying Facility is available. Call: 9000321282, 9849409986.
NT-09041_All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

సోలార్ విద్యుత్ ప్రారంభం

సోలార్ విద్యుత్‌ను ప్రారంభిస్తున్న హైకోర్టు జడ్జి శరత్

నాగర్‌కర్నూల్‌లో హైకోర్టు జడ్జి పర్యటన

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి కే.శరత్ జిల్లా కేంద్రంలోని జూనియర్ జస్టిస్ బోర్డు భవన ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. అదేవిధంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో సోలార్ విద్యుత్‌ను ప్రారంభించారు. అనంతరం జిల్లా కోర్టులో మెడికల్ డిస్పెన్సరీ యూనిట్‌ను డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మి అధ్యక్షతన ప్రారంభించారు. యశోధ దవాఖాన సికింద్రా బాద్ సాకారంతో అడ్వకేట్ అలవేందర్‌గౌడ్, డాక్టర్ విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో 12రకాల సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 400 మంది వినియోగించుకోగా అందులో అడ్వకేట్లు, కోర్టు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలను పొందారు. గుండె సంబంధిత పరీక్షలు, ఊపిరితిత్తుల పరీక్షలు, షుగర్, బీపీ తదితర వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో హైకోర్టు న్యాయమూర్తి శరత్ ఆధ్వర్యంలో జిల్లా కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో న్యాయ సేవలు, వివిధ శాఖల విధుల గురించి విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేశ్‌బాబు, కలెక్టర్ సంతోష్, బార్ కౌన్సిల్ సభ్యుడు హన్మంత్ తదితరులు ఉన్నారు.

కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన నాగర్‌కర్నూల్

క్రీడాకారులతో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 22 : వికారాబాద్‌లో జరుగుతున్న సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో జిల్లా జట్టు సత్తా చాటుతోంది. శనివారం వరంగల్ జిల్లా జట్టుతో జరిగిన పోటీల్లో జిల్లా జట్టు గెలిచి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నది. క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభపై కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యాదయ్యగౌడ్‌లు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పనులు పరిశీలిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్

కల్వకుర్తి, ఫిబ్రవరి 22: స్థానిక మున్సిపాలిటీ బలరాం నగర్ కాలనీలో మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి చేపట్టిన మురుగుకాల్వ నిర్మాణ పనులను శనివారం మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని గుత్తెదారుకు సూచించారు. అలాగే పాత బస్తీలో నివాసం ఉంటు అనారోగ్యంతో బాధపడుతున్న మహమ్మద్ అలీని పరామర్శించారు. ఎడ్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నుంచి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీశైలం, మాజీ వైస్ చైర్మన్ షాహెద్, బీఆర్ఎస్ నాయకులు పప్పుబాయ్, అప్సర్, బాలరాం, ఖాధర్, హాజీ, భగత్‌సింగ్ పాల్గొన్నారు.

విద్యార్థిదశ నుంచే కరాటే నేర్చుకోవాలి

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎస్సై

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 22: విద్యార్థులు పాఠశాల దశనుంచే కరాటే నేర్చుకోవాలని ఎస్సై నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శాంతిని కేతన్ పాఠశాలలో కరాటే పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా 25 మంది బాల బాలికలు బెల్ట్‌ఎగ్జామ్ టెస్ట్‌లో పాల్గొని కరాటే విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బోవస్ వర్గీస్, ప్రిన్సిపాల్ హాంసి, కరాటే శిక్షకులు ఇలియస్, అశ్వక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

లక్ష్యంతో చదివితే విజయాలు

బహుమతులు అందజేస్తున్న సుధాకర్‌రెడ్డి

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి22: విద్యార్థులు లక్ష్యంతో చదివి విజయం సాధించాలని ఆర్డీటీ సంస్థ శ్రీశైలం ఏరియా ఎస్‌టీఎల్ ఆర్ సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నడింపల్లి శివారులో ఉన్న కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆయన విద్యార్థినులకు బహుమతులను ప్రధానం చేసే కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.. ఆర్‌డీటీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని సింగారంలో ఇటీవల పేదలకు నీటితుంపర సేద్య పరికరాలు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల్లో నీటి వాడకంపై అవగాహన కల్పించి, వ్యాసరచన పోటీలు నిర్వహించగా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌వో కుసుమా, ఆర్డీటీ ప్రతినిధులు రామ్మోహన్, ఆంజనేయులు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ ఆశయాలు నెరవేర్చాలి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

చారకొండ, ఫిబ్రవరి 22: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జీబీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ గువ్వల అమల, రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేశ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవాలాల్ చేసిన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ యాతం శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, గిరిజన నేతలు సాయికుమార్, ప్రశాంత్, శ్రీను, నూర్‌పాల్‌నాయక్, తిరుమలేశ్, కృష్ణ, రాజు, గోపి, గోపాల్, శంకర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేట, ఫిబ్రవరి 22: గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ జయంతిని ఆదివారం అచ్చంపేటలో నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, కలెక్టర్ ఇతరులు హాజరుకానున్నారు. అదేవిధంగా పట్టణంలోని అటవీశాఖ డివిజన్ కార్యాలయం వద్ద సేవాలాల్ మందిరం నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు. ఎమ్మెల్యే తన నిధుల నుంచి ఆలయ నిర్మాణానికి రూ. 25లక్షలు కేటాయించారు. గిరిజన భవనం నుంచి అటవీశాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి గిరిజన నాయకులు, మహిళలు తరలిరావాలని గిరిజన నాయకులు బిచ్యానాయక్, లచ్చునాయక్ కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ధగ్నానాయక్, హతిరాం, రాజ్‌గోపాల్, సోమ్లనాయక్, రాములు, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ వంటకాలను వడ్డిస్తున్న నిర్వాహకులు

ఘనంగా చికెన్ మేళా

కల్వకుర్తి, ఫిబ్రవరి 22: పట్టణంలోని బొక్కలకుంట రోడ్డులో శనివారం పౌల్ట్రీ సంఘం ఆధ్వర్యంలో చికెన్ మేళా నిర్వహించారు. చికెన్‌తో రకరకాల వంటకాలను వండి నిర్వాహకులకు వడ్డించారు. ఉడికించిన రెండువేల గుడ్లు పంపిణీ చేశారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

విద్యుత్ మీటర్‌ను పరిశీలిస్తున్న జోన్ జనరల్ మేనేజర్

చారకొండ, ఫిబ్రవరి 22: విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని, పెండింగ్‌లో ఉంచొందని టీజీ ఎస్‌పీడీసీఎల్ రూరల్ జోన్ జనరల్ మేనేజర్ తుల సీగరాణి సూచించారు. శనివారం మండల కేంద్రం తోపాటు సిరుసనగండ్లలో ప్రత్యేక బిల్లుల వసూళ్ల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ.. గృహ, వ్యాపారానికి సంబంధించిన విద్యుత్ బిల్లులు చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు. నిర్ణీత గడువులోగా బకాయి ఉంచితే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామన్నారు. గృహజ్యోతి పొందని వినియోగదారులు ఉంటే తిరిగి దరఖాస్తుచేసుకోవాలని తెలిపారు. ఆమె వెంట ఏఈ జానిరాంనాయక్, జేఎల్ఎం వెంకటయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

శ్రీశైలంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

మయూర వాహనంపై స్వామిఅమ్మవార్లు

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఈవో శ్యామలారావు దంపతులు

శ్రీశైలం, ఫిబ్రవరి 22: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజుస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిపించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఉదయం కలశార్చన, రుద్ర హోమం, చండీహోమం నిర్వహించారు. అనంతరం స్వామిఅమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన మయూర వాహనంపై ఉంచి అక్కమహాదేవి అలంకార మండపంలో ప్రత్యేక పూజలు చేశారు. మంగళ వాద్యాలు మధ్య వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను గంగాధర మండపం నుంచి నందిమండపం నుంచి బయలువీరభద్ర స్వామి వరకు జరిగిన ఊరేగింపు కనుల పండువగా సాగింది. అనంతరం భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీశైలం మల్లన్నకు పట్టువస్త్రాలు

భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లకు కాణిపాక వర సిద్ధివినాయక దేవస్థానం, టీటీడీ నుంచి పట్టు వస్త్రాలు సమర్పించారు. శనివారం కాణిపాకం ఈవో పెంచల కిశోర్ దంపతులు, టీటీడీ ఈవో శ్యామలారావు దంపతులు ఆలయ ప్రధాన గోపురం వద్దకు చేరుకోగా ఈవో శ్రీనివాసరావు దంపతులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వేదమంత్రాల మధ్య పట్టువస్త్రాలను తలపై ఉంచుకుని స్వామిఅమ్మవార్లకు సమర్పించుకున్నారు.

భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు

శ్రీశైలం, ఫిబ్రవరి 22: శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పాదయాత్రగా అటవీ మార్గంలో వస్తున్న భక్తులకు అన్ని ఏర్పాట్లును చేసినట్లు ఈవో శ్రీనివాసరావు అన్నారు. కాలినడకన వచ్చే భక్తులకు అటవీశాఖ అధికారుల సహాయంతో అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసినట్లు అధికారులు తెలిపారు.

ఉత్సాహంగా అంతర్రాష్ట్ర పశుబల పోటీలు

అయిజ, ఫిబ్రవరి 22 : అంతర్రాష్ట్ర పశుబల ప్రదర్శన పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. శనివారం పట్టణంలోని తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పాలపళ్ల విభాగం పశుబల ప్రదర్శన పోటీలు నిర్వహించారు. పోటీలకు తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 16జతల వృషభరాజములు తరలొచ్చాయి. పోటీలను అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, బహుమతుల దాత, శ్రీరామ ట్రేడర్స్ అధినేత యుగంధర్‌రెడ్డి ప్రారంభించారు.

పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి రైతులు తరలొచ్చారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన నగదు బహుమతులను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

ఉపాధ్యాయులైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

తాడూరు, ఫిబ్రవరి 22 : మండలంలోని ఇంద్రకల్ గ్రామంలో మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా తమ బాధ్యతలను నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, నాగలక్ష్మి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటదాస్, నిర్మల, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడిపల్లిలో స్వయంపాలన

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 22 : మండలంలోని గుడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం గడ్డం బాలరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న జిజ్ఞాసను వికసించి జ్ఞాపకశక్తి పెరిగి ప్రశ్నించే వారికి ధైర్యంగా సమాధానం చెప్పే అలవాటును నేర్చుకుని చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటారన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరళ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఉపకార వేతనాల చెక్కుతో విద్యార్థులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 22: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న 173మంది పేద విద్యార్థులకు శనివారం మలబార్ గోల్డ్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.13లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. నాలుగు సంవత్సరాలుగా మలబార్ ట్రస్ట్ విద్యార్థులకు రూ.36లక్షల సాయాన్ని అందించింది. కార్యక్రమంలో మలబార్ ట్రస్ట్ అధికారులతో పాటు ప్రిన్సిపాల్ రాంరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

రేపు నేచర్‌గైడ్ శిక్షణకు రాతపరీక్ష

అమ్రాబాద్, ఫిబ్రవరి 22: మండలంలోని మన్ననూర్‌లో ఐటీఐ కళాశాల లో నేచర్‌గైడ్ కోర్సుల శిక్షణకోసం ఈ నెల 24న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు ఐటీడీఏ కార్యాలయ అధికారి జాఫర్ హుస్సేన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్రాబాద్‌లో నేచర్‌గైడ్‌కోసం దరఖాస్తు చేసుకున్న యువతకు 24న ఐటీడీఏ భవనంలో ఉదయం 10:30నుంచి 12గంటల వరకు పరీక్ష ఉంటుందని, సమయానికి కంటే ముందే పరీక్ష హాలుకు చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు.

డప్పు కళాకారులకు చేయూత

డప్పు అందజేస్తున్న నాయకులు

వెల్దండ, ఫిబ్రవరి 22: మండలంలోని కుప్పగండ్లలో డప్పు కళాకారులకు గ్రామ యువ నాయకులు రమేశ్ చేయూతనందించాడు. గ్రామంలో ఉన్న ప్రతి డప్పు కళాకారుడికి తన సొంత ఖర్చులతో శనివారం గ్రామ మాజీ సర్పంచ్ వెంకటిరెడ్డితో కలిసి డప్పులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దామోదర్‌రెడ్డి, చెన్నయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, వెంకటయ్య, శ్రీనుసాగర్ పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణోత్సవానికి విరాళం

ఆహ్వాన పత్రిక అందజేస్తున్న కమిటీ సభ్యులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 22: పట్టణంలోని భీమలింగేశ్వర స్వామి కల్యాణోత్సవానికి రావాలని కోరుతూ ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం ఉప్పల ట్రస్ట్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేశ్‌కు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేశ్ శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహించేందుకు రూ.1,16,000 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు గణేశ్, సభ్యులు రాజు, రమేశ్‌యాదవ్, దేవయ్య, రామస్వామి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 22: 34వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ చాంపియన్ షిప్‌కు మండలంలోని వెన్నచెర్లకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం విద్యార్థులు బాస్రిన్, శైలజలను మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్, పాఠశాల హెచ్ఎం శ్రీరామ్, పీడీ వినయ్ కుమార్ అభినందించారు.

బాధిత కుటుంబాలకు పరిహారం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దేశ్యానాయక్

అచ్చంపేటరూరల్, ఫిబ్రవరి22: టన్నెల్ సొరంగ పనుల్లో ప్రమాదంలో చిక్కిపోయిన బాధిత కుటుంబాలకు రూ.50లక్షలు పరిహారం అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దేశ్యానాయక్ డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.. దోమలపెంట శివారులో టన్నెల్ సొరంగ పనులు చేస్తున్నక్రమంలో శనివారం ఉదయం ప్రమాదవశాత్తు టన్నెల్ పై కప్పు కూలి ప్రమాదంలో ఎనిమిది మందికి తీవ్రగాయాలయ్యాయని తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబానికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లేష్, రాములు, శివకుమార్, నిర్మల, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రెవెన్యూ ఉద్యోగి మృతి

గట్టు, ఫిబ్రవరి 22 : విద్యుదాఘాతంతో రెవెన్యూ ఉద్యోగి మృతిచెందిన ఘటన మండలంలోని గంగిమాన్ దొడ్డి లో శనివారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బోయ రాముడు బీఆర్ ఏ గట్టులో పనిచేసి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై ధరూర్‌కు బదిలీ అయి అక్కడే విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో రాముడు గ్రామంలో ఇంటి నిర్మాణాన్ని ఇటీవలే ప్రారంభించారు. ఇందులో భాగంగా బేస్ మెంట్ క్యూరింగ్ చేయడానికి ఉపక్రమించాడు. మోటార్‌ను ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతం గురై కొంత దూరంలో పడిపోగా తలకు బలమైన గాయమైంది. వెంటనే కుటుంబసభ్యులు, స్థానికులు